https://teluguislam.net



# ఆత్మలు ప్రపంచానికి తిరిగిరావటం సాధ్యమేనా?

## 149వ అంశం :

దైవప్రవక్త గాని, వలీగాని, షహీద్‌గాని మరణించిన తర్వాత వారి ఆత్మ తిరిగి ప్రపంచంలోకి రావటం అసాధ్యం.

﴿وَجَاءَ مِنْ أَقْصَا الْمَدِينَةِ رَجُلٌ يَسْعَىٰ قَالَ يَا قَوْمِ اتَّبِعُوا الْمُرْسَلِينَ ۝ اتَّبِعُوا مَنْ لَا يَسْأَلُكُمْ أَجْرًا وَهُمْ مُهْتَدُونَ ۝ وَمَا لِيَ لَا أَعْبُدُ الَّذِي فَطَرَنِي وَإِلَيْهِ تُرْجَعُونَ ۝ أَأَتَّخِذُ مِنْ دُونِهِ آلِهَةً إِنْ يُرِدْنِ الرَّحْمَٰنُ بِضُرٍّ لَا تُغْنِ عَنِّي شَفَاعَتُهُمْ شَيْئًا وَلَا يُنْقِذُونِ ۝ إِنِّي إِذًا لَفِي ضَلَالٍ مُبِينٍ ۝ إِنِّي آمَنْتُ بِرَبِّكُمْ فَاسْمَعُونِ ۝ قِيلَ ادْخُلِ الْجَنَّةَ قَالَ يَا لَيْتَ قَوْمِي يَعْلَمُونَ ۝ بِمَا غَفَرَ لِي رَبِّي وَجَعَلَنِي مِنَ الْمُكْرَمِينَ ۝﴾ (27-20:36)

ఇంతలోనే పట్టణంలోని ఒక మారుమూల ప్రాంతం నుండి ఒక వ్యక్తి పరుగెత్తుకుంటూ వచ్చి ఇలా అన్నాడు: "నా జాతిప్రజలారా! దైవప్రవక్తలను అనుసరించండి. మీ నుండి ఏ ప్రతిఫలమూ కోరనివారిని, సత్యమార్గంలో ఉన్నవారిని అనుసరించండి. ఎవరు నన్ను సృష్టించారో, ఎవరి వైపునకు మీరంతా మరలిపోనున్నారో. ఆయనను నేనెందుకు పూజించకూడదు? ఆయనను కాదని నేను ఇతరులను ఆరాధ్యులుగా చేసుకోవాలా? వాస్తవానికి ఒకవేళ కరుణామయుడైన దేవుడు నాకేదయినా నష్టం కలిగించదలిస్తే నాకు వారి సిఫారసూ ఏవిధంగానూ ఉపయోగపడదు, వారు నన్ను విడిపించనూలేరు. ఒకవేళ నేను అలా చేస్తే, స్పష్టమైన మార్గ భ్రష్టత్వానికి గురిఅవుతాను. నేను మీ ప్రభువును విశ్వసించాను. కనుక మీరు కూడా నామాట వినండి.

(చివరకు వారు అతన్ని హత్య చేశారు. (ఆ వ్యక్తితో "స్వర్గంలో ప్రవేశించు" అని అనబడింది. అతను ఇలా అన్నాడు. "నా ప్రభువు ఏ విషయాన్ని బట్టి నన్ను క్షమించి గౌరవనీయులలోకి ప్రవేశింపజేశాడో, నా జాతివారికి తెలిస్తే ఎంత బాగుండును"!

(యాసీన్ సూరా: 20నుంచి 27సూక్తులు)

గమనిక: మరణించిన తర్వాత ఆత్మ తిరిగి ప్రపంచానికి రావటం, ఎవరితోనయినా మాట్లాడటం సాధ్యమే అయితే విశ్వాసి "నా ప్రభువు ఏ విషయాన్ని బట్టి నన్ను క్షమించాడో నా జాతివారికి తెలిస్తే ఎంత బాగుండు" అని బాధగా చెప్పుకోవాల్సిన అవసరం ఉండదు.

https://teluguislam.net



## 150వ అంశం :

సమాధిలోని ప్రశ్నోత్తరాల్లో సఫలుడై స్వర్గఅనుగ్రహాలు చూసిన తర్వాత విశ్వాసి తిరిగి లోకానికి వచ్చి తన బంధుమిత్రులకు తన సత్పర్యవసానం గురించి తెలియజేయాలనుకుంటాడు. కాని అతనికి అందుకు అనుమతి లభించదు.

సూచన :- 84,100వ అంశాల క్రింది హదీసులు చూడండి.

## 151వ అంశం :

వీరమరణం పొందిన తర్వాత షహీద్ ఆత్మ ప్రపంచానికి వచ్చి మళ్ళీ వీరమరణం పొందాలని కోరుకుంటుంది. కాని అందుకు దానికి అనుమతి లభించదు.

సూచన :- 147వ అంశం క్రింది హదీసు చూడండి.

